ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి



# రాష్ట్ర ప్రభుత్వానికి పెను సవాలుగా కామారెడ్డి

- పరస్పర విమర్శలతో యుద్ధ వాతావరణం
- వాడి వేడిగా జిల్లాలో రాజకీయం
- ప్రభుత్వ కాలేజీ భూముల కోసం గతంలో విద్యార్థి సంఘాలు పోరాడిన పట్టించుకోని నాయకులు
- ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త
- ఇరు వర్గాల విమర్శలతో పాలన అస్తవ్యస్తం
- వ్యక్తిగత కక్షలతో ప్రజాసంక్షేమ కుంటుబడిపోతుంది



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో రాజకీయాలు వాడి వేడిగా కొనసాగుతున్నాయి. బిజెపి ఎంఎల్ఏ కాటిపల్లి వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. పార్టీలతో మొదలైన దూషణ పర్వం వ్యక్తిగత వ్యవహారాల వైపు మళ్ళింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి పెను సవాల్ గా కామారెడ్డి మారింది. ఇదిలా ఉండగా వీరి ఇరువురి వాగ్వాదంలో కార్యకర్తలు పావులుగా మారారు. ఇదే తీరు కొనసాగితే ప్రజా సంక్షేమం దెబ్బతింటుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

శనివారం రోజు ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు ప్రవర్తించిన తీరుపై కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... రాజకీయాల్లో పరస్పర దూషణలు సర్వసాధారణం అవి చాలా ఆరోగ్యవంతమైనవిగా ప్రజా సంక్షేమానికి ఉపయోగపడే విధంగా ఉండాలి కానీ, వ్యక్తిగత దాడులకు పాల్పడే విధంగా ఉండకూడదని అన్నాడు. ప్రజాస్వామ్యంలో ఎమ్మెల్యే కె రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని ప్రశ్నించాడు. షబ్బీర్ అలీ కి కాంగ్రెస్ పార్టీ తొమ్మిది సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే1989 లో ఒకసారి 2004 లో

- మిగతా 2లో..

## రైతు భరోసాను మరిచిన సీఎం

- పత్తాలేని రైతు భరోసా
- రైతు భరోసా కోసం ఆగమైతున్న రైతులు
- ప్రజా పాలనలో రైతులకు విలువ లేదా
- పెట్టుబడి కి సాయం అందక దీనస్థితిలో రైతాంగం
- రైతులకు తలనొప్పిగా మారిన రైతు భరోసా



**కామారెడ్డి (ఆర్ సి)ఫిబ్రవరి 22 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా సకాలంలో అందక, పంట పెట్టుబడి లేక రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని గ్రామాల్లో అన్ని గ్రామాల్లోని చిన్న, సన్నకారు, కవులు రైతుల దగ్గర పెట్టుబడి కి డబ్బులు లేక, ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేయాల్సిన దుస్థితి వచ్చిందని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ తెలిపాడు.అదీకాక ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయిస్తే

- మిగతా 2లో..

## 202 సర్వేనంబర్లోని భూమి కాపాడలేరా?

- 1 ఎకరం ఏడు గుంటల ప్రభుత్వ భూమి
- ఆ నా రెడ్డి కి అధికారుల అండదండలు
- ఆలస్యం అయితే అందుకుపోతారు.
- కోట్ల విలువ చేసే భూమి పై కొరవడిన నిగ
- ఆస్థలంలోపేదలకుఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆర్మూర్, పిబ్రవరి 22(ప్రజాజ్యోతి)

ఆర్మూర్ పట్టణం లోని 7 వార్డ్ లోని కెవి ఆర్, కాలనిలోని సర్కార్ జాగా ఒక ఎకరం ఏడు గుంటలు కలదు ఐతే అక్కడ పట్టా భూమి కూడా ఉంది పట్టభూమిలో ఇల్లా నిర్మాణం కొరకు పర్మిషన్ తీసుకొని సర్కార్ జాగలో నిర్మాణం లు చేస్తున్నారు. ఒక రియల్ వ్యాపారి బిల్డర్ అవతారం ఎత్తి భూమి పట్టాదార్ యజమాని తో చేతులు కలిపి కెవిఆర్ కాలనిలో దాదాపు 24 ఇండ్ల

ను నిర్మిస్తున్నారు. విషయం పలు పత్రికల్లో ప్రచురణ కావడంతో అప్పుడు అధికారులు స్పందించి సర్వే చేసి సర్కార్ జాగా అని బోర్డు పెట్టారు. అంతవరకు బాగానే ఉంది

పట్టాభూమి వదిలి ప్రభుత్వ భూమి లోకి

- మిగతా 2లో..



# ఏపీకి మేం సహకరిస్తున్నామా?

## నీళ్లపై చౌకబారు ఆరోపణలు చేయొద్దు

## తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచినవారు అలాంటి పనిచేస్తారా?: రేవంత్‌రెడ్డి

వరంగల్/హైదరాబాద్, ఫిబ్రవరి 22 : నీళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తోందన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఖండించారు. ప్రజా జీవితంలో ఉండి తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన వారెవరైనా ఆ పని చేస్తారా అని నిలదీశారు. ఏపీ నుంచి వలసవచ్చి ఇక్కడ సెటిలైన వ్యక్తులైనా సహకరిస్తారా అని ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలతో ప్రయోజనం ఉం దదన్నారు. ఆ రాష్ట్రంలోని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో దేవాదుల ప్రాజెక్టును సందర్శించాక ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరి జలాలపైనే గాక కృష్ణా జలాలపైనా అనేక అపోహలు కల్పిస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రానికి నీటిని తరలించడానికి తాము సహకరిస్తున్నామని అంటున్నారని తప్పుబట్టారు. 'కృష్ణా జలాలపై శాసనసభలోనే పూర్తి స్థాయి చర్చ చేపట్టాం. బహిరంగ సభలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడం వద్దు. ఉమ్మడి రాష్ట్రంలో ఏం జరిగింది.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగింది.. రెండేళ్లుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో చర్చించేందుకు అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నాం. కృష్ణా జలాలకు సంబంధించిన అంశాలపై మొన్నటి సభలో వివరణ ఇచ్చాం. మీ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మాపై ఆరోపణలు చేయడం సబబు కాదు. మీరు తప్పు చేశారా లేదా అన్నది ప్రజలు గుర్తించారు.. శిక్షించారు. గోదావరి జలాలపై సభలో కూర్చుని చర్చ చేద్దాం. మేం ఏదైనా సవరించుకోవాల్సి ఉంటే అందుకు అభ్యంతరం లేదు' అని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి ఉపయోగపడే మంచి పుస్తకాలు చదవాలని, చిన జీయర్‌స్వామి సూక్తులు, మంచి ప్రవచనాలు వినాలని సూచించారు. అంతేతప్ప ప్రజలపై విషం కక్కవద్దని.. తమ వారసత్వ ఆస్తిని ఎవరో కొల్లగొట్టారన్నట్లుగా కడుపులో బాధ పెట్టుకుంటే ఆరోగ్యం దెబ్బతింటుందని రేవంత్ వ్యాఖ్యానించారు.



# బీసీలకు 80శాతం సబ్సిడీతో 20లక్షల రుణమివ్వాలి

## ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



బర్కత్‌పుర, ఫిబ్రవరి 22: బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్కో బీసీ కుటుంబానికి 80శాతం సబ్సిడీతో రూ.20లక్షల రుణాలు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 23న జరిగే క్యాబినెట్ సమావేశంలో రుణాలపై నిర్ణయం తీసుకోవాలని, వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. బీసీ కార్పొరేషన్‌కు రూ.13 వేల కోట్లు, 21 బీసీ కులాల ఫెడరేషన్లకు రూ.8 వేల కోట్లు కేటాయించాలన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రూ.8,500 కోట్లు తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌కుమార్ అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్ సమన్వయంతో కోర్‌కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. వచ్చే బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.25 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గోల్డ్ రేట్.. ఈ వారం రూ.1.6 లక్షల మార్కును దాటే ఛాన్స్

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం స్పాట్ ధర రూ.1,59,570గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,45,990. కిలో వెండి ధర రూ.2,89,900ల వద్ద తచ్చాడుతోంది (+శీశ్రీః, ాఱశ్రీజవతీ ౯వేం ఫీవవ 23).

భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో బంగారం ధర ఈ వారం రూ.1.6 లక్షల మార్కు, వెండి ధర రూ.3 లక్షల మార్కును దాటే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. స్వల్ప దిద్దుబాట్లు ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా చూస్తే పసిడి, వెండి ధరల్లో పెరుగుదల తప్పదని చెబుతున్నాయి.

ప్రధాన నగరాల్లో 10 గ్రాముల పసిడి (24కే, 22కే) ధరలు

చెన్నై: ?1,60,140; ?1,46,790
ముంబై: ?1,59,270; ?1,45,990
ఢిల్లీ: ?1,59,420; ?1,46,140
కోల్‌కతా: ?1,59,270; 1,45,990
బెంగళూరు: ?1,59,270; 1,45,990
హైదరాబాద్: ?1,59,270; ?1,45,990
విజయవాడ: ?1,59,270; ?1,45,990
కేరళ: ?1,59,270; ?1,45,990
పుణె: ?1,59,270; ?1,45,990
వడోదరా: ?1,59,320; 1,46,040
అహ్మదాబాద్: ?1,59,320; 1,46,040

కిలో వెండి ధరలు

చెన్నై: ?2,89,900
ముంబై: ?2,74,900
ఢిల్లీ: ?2,74,900
కోల్‌కతా: ?2,74,900
బెంగళూరు: ?2,74,900
హైదరాబాద్: ?2,89,900
విజయవాడ: ?2,89,900
కేరళ: ?2,89,900
పుణె: ?2,74,900
వడోదరా: ?2,74,900
అహ్మదాబాద్: ?2,74,900

# రైతు భరోసాను మరిచిన సీఎం

భూమి ధర ఎంతో చెప్పు హైదరాబాదులో ఉపాధి కల్పిస్తామని హేళన చేసి మాట్లాడుతున్నారని, ఈ విషయమై "ప్రజా జ్యోతి" పత్రిక ద్వారా రైతులు తమ గోడు వెళ్ళ బుచ్చుకున్నారు. ఇకనైనా ప్రజా పాలనలో రైతులకు పెద్దపీట వేసే దిశగా ఆలోచన చేయాలని, రైతులకు ఇవ్వాల్సిన నిధులను సకాలంలో చెల్లించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వానికి పెను సవాలుగా కామారెడ్డి

ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచాడు. అన్నిసార్లు పోటీ చేసి ఓడిపోయిన నాయకులు ఎవరైనా దివాలా తీస్తారు కానీ, ఈయన మాత్రం కోట్లు కూడా పెట్టాడని ఎద్దేవా చేశాడు. నియోజకవర్గానికి పట్టిన శని షబ్బీర్ అని అన్నాడు. నియోజకవర్గానికి కాంగ్రెస్ ఇన్చార్జి మినిస్టర్లు ఎవరు వచ్చిన లెక్కలు తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గత రెండు సంవత్సరాలుగా మౌనం పాటిస్తూ వచ్చాను, ఇప్పటినుండి యుద్ధమే అని రాష్ట్ర ప్రభుత్వానికి పెను సవాలు విసిరాడు. నా నియోజకవర్గ మొత్తం ఒంటరిగా పర్యటిస్తా, షబ్బీర్ అలీ గాని, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరైనా ఆపి చూడండి నీ అవినీతి లెక్కలు, నీ తమ్ముడి అవినీతి లెక్కలు తేలుస్తా అని ఎమ్మెల్యే మండిపడ్డాడు.

## 202 సర్వేనంబర్లోని భూమి

# కాపాడలేరా?

కెవిఆర్ కాలనీ లో కోటర్మూర్ గ్రామానికి చెందిన ఒక చెరువు ఉంది అక్కడ కూడా అధికారులకు తెలియకుండా కొందరు చెరువు జాగా సైతం కబ్జా చేసారు.అక్కడ వెంచర్ లు కూడా వేసారు. అక్కడ భూముల విలువ చుస్తే కోట్లలో ఉంది అని తెలుసు ఏదేమైనా ప్రభుత్వ భూమి కాపాడల్సిన అధికారులు సర్వే చేసి చేతులు దూలపుకున్నారు. అధికారులు అటువైపు వెళ్ళాకాపోవడం తో అదే అదునుగా భావించి అసరెడ్డి, సర్కార్ జాగా వేసేయ్ పాగా అన్నట్లుగా ఇల్లు నిర్మాణం లు పూర్తి చేసి వాటిని అమ్మివేశారు. ఇప్పటికైనా అధికారులు సర్కార్ జాగా కాపాడి పేదలకు ప్లాట్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ని కోరుతమని కాలనివాసులు ప్రయత్నలు మొదలుపెట్టారు,

## వైభవంగా ఒడ్డెటావ్వా విగ్రహ ప్రతిష్టాపన

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 22 ఇందల్వాయి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది గ్రామంలోని పురాతన లింగమయ్య గుడి పునరుద్ధరణలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఒడ్డెటావ్వా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. మహారాజులు ( మాదిగ) కుల సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గ్రామ పురవీధులు శివశక్తుల పూనకాలు పోతరాజుల వీరనాట్యాలతో మారుమోగాయి. మహారాజుల కుల సభ్యులు భక్తిశ్రద్ధలతో బోనాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం వేద మంత్రోచ్చారణాల మధ్య ఒడ్డెటావ్వా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. గ్రామ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు బాగుండాలని కోరుతూ బలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుధాకర్, రఘుపతి రెడ్డి, మెండే రవి, నామాల గంగాధర్, బుట్టి రమేష్, గంగిరెడ్డి రవి, గొల్ల సంతోష్, కుల సంఘ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎవరికి అనుమతి లభిస్తుంది?

## కామారెడ్డి రావడానికి షబీర్ ఆలీకి అనుమతి లభిస్తుందా?
## కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేందుకు ఎమ్మెల్యే రమణారెడ్డికి పరిమిషన్ లభిస్తుందా?

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22**

కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆస్తుల విషయాలపై పొలిటికల్ టర్న్ తీసుకున్న విషయం తెలిసిందే. అసలు కామారెడ్డిలో ఏం జరుగుతుంది. ప్రభుత్వ కాలేజీలో భూమిలో కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య రచ్చకుదారి తీసింది. రమణారెడ్డి శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి డిగ్రీ కళాశాల భూమిపై ఒక గుంట కూడా ఆక్రమించుకోలేదని ఆక్రమించుకున్నట్టు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అని తెలియజేశారు. ఈరోజు కలెక్టర్ దగ్గరనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల గురించి చర్చించుకుందాం రా అని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. సవాల్ విరుచడంతో మరోసారి కామారెడ్డి లో ఈరోజు ఏమి జరుగుతుందని ఉత్కం ఠ కొనసాగుతుంది. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడానికి పోలీసుల ఆ పర్మిషన్ లభిస్తుందా? శనివారం జరిగిన విధంగానే హౌస్ ఆర్ఎస్ చేస్తారా? అనేది చూడాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కూడా ఏ చర్చ కైనా సిద్ధమని ప్రతి సవాల్ విసిరారు. మరి కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు ఏమైనా చేస్తారా? నేడు మున్సిపల్ చైర్మన్గా ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిపి అంగరంగ వైభవంగా పదవి బాధ్యతలు చేపట్టాలని ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొనే అవకాశం ఉంది. కామారెడ్డి లో జరుగుతున్న పరిమాణాల దృశ్య షబ్బీర్ అలీ కామారెడ్డి కి రావడానికి పోలీసుల నుంచి పర్మిషన్ లభిస్తుందా?.లేదా ముందస్తు అరెస్టు చేస్తారా అనేది చూడాల్సి ఉంది. షబ్బీర్ అలీ వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కాబట్టి ఏదైనా అబంచనీయ సంఘటనలు జరుగుతాయని ఉద్దేశంతో కామారెడ్డి కి అనుమతి ఇస్తారా లేదా అని వేచి చూడాలి.

# కుప్రియాల్ లో పెద్దమ్మ తల్లికి బోనాలు

**సదాశివనగర్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల నడుమ సంప్రదాయ ఉత్సవాలు – – గ్రామమంతా పండుగ వాతావరణం

సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. శివరాత్రి అనంతరం ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సంప్రదాయ బోనాల ఉత్సవం ఈసారి మరింత వైభవంగా సాగింది.

ఉదయం వేళల నుంచే పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పండితుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పూలతో, తోరణాలతో అందంగా అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

బోనాల సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పసుపు–కుంకుమలతో అలంకరించుకున్న బోనాలను తలపై ఎత్తుకుని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు, యువత నృత్యాలు, డప్పుల మోగింపు గ్రామ వీధులను మార్మోగించాయి. చిన్నారులు కూడా భక్తి గీతాలతో పాల్గొని ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ముదిరాజ్ సంఘం నూతన సభ్యులు మాట్లాడుతూ, “పెద్దమ్మ తల్లి కృపతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం బోనాలు సమర్పించడం మా ఆనవాయితీ. పూర్వీకుల



సంప్రదాయాన్ని కొనసాగించడం మా బాధ్యతగా భావిస్తున్నాము. గ్రామ ప్రజల సహకారంతో ఈ ఉత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాము” అని తెలిపారు.

గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఈ బోనాల ఉత్సవం కేవలం పండుగ మాత్రమే కాకుండా గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువతరం సంప్రదాయాలను కాపాడాలని, భక్తి భావనతో ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి, సంఘ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సాయంత్రం మహా హారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. నిర్వహించి భక్తి, సంప్రదాయం, గ్రామ ఐక్యతను ప్రతిబింబించేలా నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం కుప్రియల్ గ్రామ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది. గ్రామ ప్రజల ఉత్సాహం, సంఘ సభ్యుల కృషితో ఈ వేడుక విజయవంతంగా ముగిసింది.

# నూతన కౌన్సిలర్ తాటి లావణ్య ప్రసాద్‌కు ఘన సన్మానం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి**

కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ తాటి లావణ్య ప్రసాద్‌కు ఇస్రోజీవాడి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మదన్ శంకర్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆమెను అభినందించారు. కార్యకర్తల కేరింతల మధ్య జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

ఈ సందర్భంగా మదన్ శంకర్ మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులతో ఎన్నికైన తాటి లావణ్య ప్రసాద్ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. మహిళా నాయకత్వానికి ప్రజలు ఇచ్చిన ప్రోత్సాహం అభినందనీయం అని తెలిపారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదల వంటి అంశాలపై కౌన్సిలర్ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

తాటి లావణ్య ప్రసాద్ తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ప్రాధాన్యంగా తీసుకుని పూర్తి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రతి ఇంటికి అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను వినేందుకు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు మాట్లాడుతూ, తాటి లావణ్య ప్రసాద్ నాయకత్వంలో వార్డు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి ఆమె కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం మిఠాయిల పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ సన్మానం ద్వారా నూతన కౌన్సిలర్‌కు పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉందని నాయకులు స్పష్టం చేశారు.



# నేడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**గాంధారి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**



సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు గాంధారి మండల కేంద్రంలో నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మొహన్ రావు అధ్యక్షత వహించనున్నారని ఆమె పేర్కొన్నారు.మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో నేడు ఉదయం 10 గంటలకు జయంతి వేడుకలు ప్రారంభం కానున్నాయి. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.జన ప్రతినిధులు, నాయకులు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ రేణుక చౌహన్ సాదరంగా కోరారు.

# ఘనంగా శ్రీ మల్లన్న స్వామి, రేణుక ఎల్లమ్మ ఆలయ 3వ వార్షికోత్సవం



**గాంధారి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ మల్లన్న స్వామి మరియు రేణుక ఎల్లమ్మ ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించరు . ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్, మండల బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు, మండల బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పలువురు నాయకులు కోరారు.

## శివాయిపల్లిలో వనదుర్గ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవాలు

**రాజంపేట ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం మరియు ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో వనదుర్గ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో సాంప్రదాయ సంగీతం, భజనలు కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కి సంధ్య బాల్రాజ్, సంఘ ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ఐక్యత, సాంప్రదాయ పరిరక్షణలో ఇటువంటి ఉత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. మహోత్సవాలు విజయవంతంగా ముగియడంతో గ్రామంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది.



# సీఎం కప్ రాష్ట్రస్థాయిలో కామారెడ్డి హాకీ జట్టు సంచలన విజయం

**మహబూబ్నగర్‌పై 2--1 గోల్స్ తేడాతో ఘన విజయం**

**రాష్ట్రంలో మూడవ స్థానం కైవసం -- జిల్లాకు గర్వకారణం**

**క్రీడాకారులకు రూ.50,000 నగదు బహుమతి ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం**





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర క్రీడా చరిత్రలో ప్రతిష్టాత్మకంగా నిలిచిన సీఎం కఫ్ 2025--26 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన హాకీ టోర్నమెంట్‌లో కామారెడ్డి జిల్లా హాకీ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.

హైదరాబాద్‌లోని ప్రసిద్ధ క్రీడా వేదిక గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ కీలక పోరులో మహబూబ్నగర్ జిల్లా జట్టుపై 2--1 గోల్స్ తేడాతో విజయం సాధించి రాష్ట్రంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది.

.... ఉత్కంఠభరిత పోరు -- కామారెడ్డి జట్టు ఆధిపత్యం

మ్యాచ్ ప్రారంభం నుంచే కామారెడ్డి జట్టు దూకుడు ప్రదర్శించింది. ఫీల్డ్‌లో అద్భుత సమన్వయం, కచ్చితమైన పాస్‌లు, బలమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థి జట్టును ఒత్తిడిలోకి నెట్టింది.

మొదటి హాఫ్‌లోనే దూకుడుగా ఆడుతూ తొలి గోల్ సాధించి ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో హాఫ్‌లో మహబూబ్నగర్ జట్టు సమం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించినా, కామారెడ్డి డిఫెన్స్ గోడలా నిలిచింది. కీలక సమయంలో మరో గోల్ సాధించి విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. చివరి నిమిషాల్లో ఉత్కంఠతరమైన పోరు సాగినా, కామారెడ్డి జట్టు పట్టుదలతో మ్యాచ్‌ను గెలుచుకుంది.

....జిల్లాకు చారిత్రాత్మక ఘట్టం

రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించడం కామారెడ్డి జిల్లా క్రీడా చరిత్రలో ఒక మైలురాయి. గ్రామస్థాయి నుంచి కష్టపడి ఎదిగిన క్రీడాకారులు తమ ప్రతిభతో జిల్లా గౌరవాన్ని రాష్ట్ర వేదికపై నిలబెట్టారు.

క్రీడాకారుల క్రమశిక్షణ, కోచ్ మార్గదర్శకత్వం, హాకీ అసోసియేషన్ కృషి ఈ విజయానికి ప్రధాన కారణమని అధికారులు పేర్కొన్నారు..... .....అధికారుల అభినందనలు

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిన్ సంగ్వాన్ జట్టును ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు.

డివైఎస్ఓ రంగ వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ -- "కామారెడ్డి క్రీడాకారుల్లో అపార ప్రతిభ ఉంది. సరైన ప్రోత్సాహం లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించగలరు" అని పేర్కొన్నారు.

హాకీ అసోసియేషన్ అధ్యక్షులు నీలం లింగం, ట్రెజరర్ నోముల మధుసూదన్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. వెంకటి, హాకీ కోచ్ ఆంజనేయులు క్రీడాకారులను ఘనంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

.... రూ.50,000 నగదు బహుమతి

రాష్ట్రస్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు కామారెడ్డి జిల్లా హాకీ జట్టుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.50,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ బహుమతి క్రీడాకారుల్లో మరింత ఉత్తేజాన్ని నింపనుంది. ప్రథమ బహుమతి ఒక్క లక్ష రూపాయలు ద్వితీయ బహుమతి 75000 తృతీయ బహుమతి 50 వేల రూపాయలు

... జిల్లా వ్యాప్తంగా హర్షం

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత క్రీడల వైపు మరింతగా మొగ్గుచూపేలా ఈ విజయం ప్రేరణనిచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు. "కష్టపడితే విజయమే లక్ష్యం" అని నిరూపించిన కామారెడ్డి హాకీ జట్టు భవిష్యత్తులో జాతీయస్థాయిలో సైతం జెండా ఎగరవేయాలని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మారావుపేటలో నీటి సంరక్షణపై భారీ చైతన్య ర్యాలీ

**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**

ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో తలెత్తే నీటి సమస్యలను ముందుగానే నివారించేందుకు సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉమర్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం దృష్ట్యా ముందుచూపుతో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో విశేష స్పందన రేకెత్తించింది.

గ్రామంలోని ప్రధాన వీధులన్నింటిలో ఈ ర్యాలీ కొనసాగింది. సర్పంచ్ ఉమర్ ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, రైతులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని నీటి సంరక్షణపై నినాదాలు చేశారు. "ప్రతి నీటి చుక్క జీవనాధారం", "నీళ్లు వృథా చేస్తే భవిష్యత్తు కష్టాల్లో పడుతుంది", "ఈరోజు ఆదా -- రేపటి భద్రత" వంటి సందేశాలతో గ్రామమంతా చైతన్యంతో మార్మోగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ ఉమర్ మాట్లాడుతూ, ఎండాకాలంలో బోర్లు ఎండిపోవడం, చెరువులు ఎండిపోవడం, తాగునీటి సరఫరా తగ్గిపోవడం వంటి సమస్యలు సాధారణమని, అయితే ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇంట్లో నీటి వినియోగాన్ని నియంత్రించుకోవాలని, అవసరం లేకుండా ట్యాప్‌లు తెరిచి ఉంచకూడదని, లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు.

ఇంకా మాట్లాడుతూ, వర్షపు నీటిని నిల్వ చేసుకునే రైన్ వాటర్ హార్వెస్టింగ్ విధానాలను అమలు చేయాలని, ఇంటి పైకప్పులపై పడే వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి మళ్లించే చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో కూడా మితమైన నీటి వినియోగ పద్ధతులు అనుసరించాలని రైతులకు పిలుపునిచ్చారు. నీటి వనరులైన చెరువులు, కుంటలు, బోర్లు శుభ్రంగా ఉంచుకోవాలని, వాటిని కలుషితం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని, నీటి సమస్యను ప్రభుత్వంపై మాత్రమే మోపకుండా ప్రతి వ్యక్తి బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీ తరఫున నీటి నిల్వలపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, అవసరమైన చోట తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ ర్యాలీ సందర్భంగా గ్రామంలో ప్రత్యేకంగా అవగాహన ప్రసంగాలు నిర్వహించి, చిన్నారులకు కూడా నీటి విలువను వివరించారు. విద్యార్థులు నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. మహిళలు ఇంటి అవసరాలకు నీటిని ఆదా చేసే పద్ధతులను అమలు చేస్తామని తెలిపారు. యువకులు గ్రామంలో నీటి వృథా జరుగుతున్న చోట్ల గుర్తించి పంచాయతీకి తెలియజేస్తామని ముందుకు వచ్చారు.

గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఎండాకాలానికి ముందే తీసుకున్న ఈ ముందస్తు చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో నీటి సమస్యలు లేకుండా ఉండాలంటే అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అభిప్రాయపడ్డారు.

చివరగా సర్పంచ్ ఉమర్ గ్రామ ప్రజలకు పిలుపునిస్తూ, "నీరు జీవం -- దాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం" అని పేర్కొన్నారు. ఎండాకాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామపంచాయతీ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుందని, అవసరమైతే ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తామని తెలిపారు.

గ్రామంలో నీటి సంరక్షణపై ఇలాంటి చైతన్య కార్యక్రమాలు కొనసాగిస్తూ, ధర్మారావుపేటను నీటి ఆదా గ్రామంగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని గ్రామపంచాయతీ ప్రకటించింది.



## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

సదాశివనగర్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)

తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివనగర్ యందు నిర్వహించిన గురుకుల ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ ప్రవేశ పరీక్షకు ఆరవ తరగతిలో ప్రవేశం పొందడానికి 390 మంది విద్యార్థులు పరీక్షకు అప్లై చేసుకోగా 371 మంది విద్యార్థులు హాజరయ్యారు. 19 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 95.12 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చీఫ్ సూపర్డెంట్ తెలిపారు

## ఎమ్మెల్యే జోలికి వస్తే సహించేది లేదు...

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజు లు..**



కామారెడ్డి టౌన్ ఫిబ్రవరి 22. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై శనివారం కాంగ్రెస్ గుండా దాడి కి నిరసనగా, జరిగిన పరిణామాలపై ఇక సహించేది లేదని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు.ఆదివారం మీడియా సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడారు.చర్చకు రమ్మంటే క్యాంపు కార్యాలయంలోకి దాడి కి వచ్చారు. ఆరోపణలు చేసిన వ్యక్తి రావాలని పిలుపునిస్తే కాంగ్రెస్ నాయకులను వెంట వేసుకొని వచ్చి డ్రామాలు చేశారు. మా నాయకుడు ఎమ్మెల్యే రమణ రెడ్డికి ప్రాణ హాని ఉంది అని అన్నారు. వారికి తగు రక్షణ కల్పించాలన్నారు. నిన్న క్యాంపు కార్యాలయంపై దాడి జరిగిన తర్వాత రమణ రెడ్డికి మద్దతుగా కామారెడ్డి కి బయల్దేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్, రావు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని, ఎమ్మెల్యే లు రాకేష్ రెడ్డి, పాయల్ శంకర్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని, బీజేపీ సీనియర్ నాయకులు ఎండల లక్ష్మీనాయణ ని మార్గ మధ్యలో అడ్డుకొని అరెస్ట్ చేసి కామారెడ్డి కి రానీయకుండా అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ని అరెస్ట్ లు చేసిన నీతిగా ఉన్న రమణ రెడ్డి జోలికి వస్తె ఊరుకునేది లేదని ఆయన వెంట బీజేపీ పార్టీ మొత్తం ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇకనుండి జరిగే అవినీతిపై తనదైన శైలిలో ముందుకు వెళ్లి అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి ని పరామర్శించిన గంప

కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

దోమకొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి గంద్ర మధుసూదన్ రావు తల్లి శనివారం స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ మధుసూదన్ రావు ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆయనతో పాటు పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ కోడూరి సాయి గౌడ్, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# ఉద్రిక్త పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చిన పోలీసులు

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 22. (ప్రజాజ్యోతి)**

బాన్సువాడ పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటన నేపథ్యంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులను జిల్లా పోలీస్ శాఖ తక్షణమే అదుపులోకి తీసుకువచ్చినది. సంఘటన జరిగిన వెంటనే అదనపు బలగాలను మోహరించి, కేవలం మూడు గంటల్లోనే పరిస్థితిని పూర్తిగా నియంత్రించడంలో పోలీసులు విజయవంతమయ్యారు. ప్రస్తుతం పట్టణంలో పరిస్థితి పూర్తిగా యథాస్థితికి చేరుకుంది.

సీసీటీవీ ఫుటేజ్ మరియు సోషల్ మీడియా ద్వారా లభించిన ఆధారాల ప్రకారం మొత్తం 42 మంది వ్యక్తులను గుర్తించగా, ఇప్పటివరకు 19 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగింది. మిగతా వ్యక్తులను కూడా త్వరలోనే గుర్తించి చట్టం ముందు హాజరు పరచడం జరుగుతుంది. ఈ ఘటనలో పాల్గొన్న వారందరి పై కమ్యూనల్ సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి, భవిష్యత్తులో కఠిన నిఘా కొనసాగించబడుతుంది.

ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత బలోపేతం చేయడం మరియు శాంతిభద్రతల పట్ల విశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా యం రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఈ ఫ్లాగ్ మార్చ్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై ఓల్డ్ వీక్లీ మార్కెట్, గోల్డ్ షాప్ ప్రాంతం, జెండా గల్లి, ఓల్డ్ షేక్ చాంద్ హోటల్, మున్సిపల్ ఆఫీస్ ప్రాంతం మీదుగా ఇస్లాంపూర్, గౌలిగూడ, హనుమాన్ టెంపుల్, హర్షత్ కాలనీ, రిలయన్స్ మరియు రిలయన్స్ స్మార్ట్ ఏరియా, తాడ్కోల్ చౌరస్తా, బస్టాండ్ ప్రాంతాల మీదుగా తిరిగి పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో సుమారు 120 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో సుమారు 6 కిలోమీటర్ల మేర పర్యటించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర మాట్లాడుతూ:

బాన్సువాడలో జరిగిన సంఘటనకు సంబంధించి చట్ట విరుద్ధంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాము. బాన్సువాడ పట్టణంలో బలవంతపు బంద్‌కు పాల్పడిన వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేయబడ్డాయి. అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా సమాజంలో అశాంతి సృష్టించే విధంగా తప్పుడు, ప్రేరేపిత లేదా రెచ్చగొట్టే సమాచారాన్ని ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించాము. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు.



సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారాలు చేయడం, వదంతులు వ్యాప్తి చేయడం తీవ్రమైన నేరం. వాట్సాప్ వంటి వేదికలలో ప్రసారం అవుతున్న అసత్య సమాచారాన్ని గ్రూప్ నిర్వాహకులు వెంటనే తొలగించాలి. తప్పుడు సమాచారాన్ని పంపిన వారిని కూడా నేరానికి పాల్పడిన వారిగానే పరిగణించి చర్యలు తీసుకుంటాము.

ఈ ఘటనకు సంబంధించి నిజామాబాద్, నస్రుల్లాబాద్ మరియు సంగారెడ్డి ప్రాంతాల్లో కూడా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబడ్డాయి. అన్ని కేసులలో కూడా విచారణ వేగవంతంగా కొనసాగుతోంది.

పట్టణంలో శాంతి, సామరస్యాలను కాపాడటం ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలి. ఆస్తి నష్టం జరిగిన బాధితులు నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు నమోదు చేయాలి. అందిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము. పరిస్థితి సాధారణ స్థితికి రావడానికి సహకరించిన ప్రజలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు, ఎస్హెచ్ఓ శ్రీధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, రూరల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, ఇతర ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆలోచనలే వ్యక్తిత్వ వికాసానికి మూలము

### సిరికొండ ఎస్ఐ జాడి రామకృష్ణ

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి )

విద్యార్థుల జీవితాల్లో క్రమశిక్షణ, సేవాభావం, మానవీయ విలువలు బలపడితేనే వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ పేర్కొన్నారు. ఉత్తమ ఆలోచనలే ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి మూలమని ఆయన అన్నారు. స్కౌట్స్ & గైడ్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ స్మిత్ లార్డ్ బాడెన్ పావెల్ 169వ జయంతి మరియు ప్రపంచ ఆలోచనా దినోత్సవాన్ని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ & గైడ్స్ పతాకావిష్కరణ, సర్వమత ప్రార్థనలు (ఆల్ ఫెయిత్ ప్రేయర్) నిర్వహించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ రామకృష్ణ, బడెన్ పావెల్‌తో పాటు రాబర్ట్ స్మిత్ లార్డ్ బాడెన్ పావెల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, బాల్యం నుంచే మంచి అలవాట్లు అలవరచుకోవాలని, క్రమశిక్షణతో ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించుకోవడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.





స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర బాధ్యులు కె. సాల్మన్ మాట్లాడుతూ, సమాజసేవే స్కౌటింగ్ ఉద్యమం లక్ష్యమని తెలిపారు. 'మన స్నేహం' అనే ప్రధాన అంశంతో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా స్నేహం, మత సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు కృషి జరుగుతోందన్నారు. వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలోచించే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో గైడ్ కెప్టెన్ వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## కాంగ్రెస్‌లో చేరిన కులస్పూర్ సర్పంచ్ గుడి జనార్ధన్‌రెడ్డి

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ మోపాల్ మండలంలోని కులస్పూర్ గ్రామ సర్పంచ్ గుడి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నాయకులు పార్టీకి బలంగా నిలబడాలని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగా రెడ్డి, తాడేం సర్పంచ్ జితేందర్ రెడ్డి, మోపాల్ మండల మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, నిమ్మల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు గుడి జనార్ధన్‌రెడ్డిని అభినందించి, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.



## ఎన్నికల వేళ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నసర్పంచ్



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నాగిరెడ్డిపేట్ మండలంలోని వదలపర్తి గ్రామ సర్పంచ్ సత్యబోయిన పద్మ నిలబెట్టుకున్నారు. ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామంలోని ఏ ఇంటిలోనైన ఆడ కూతురుకు వివాహం జరిగితే వెంటనే ఆ పెళ్లికూతురుకు రూ.5 వేలు అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆదివారం గ్రామంలోని చాకలి సాయిలు కూతురువివాహం జరగగా వారికి రూ.5 వేలు రూపాయలను సర్పంచ్ పద్మ అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నూతన సర్పంచ్ దంపతులను పలువురు అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర ద్వితీయ కార్యవర్గ సమావేశం




**కామారెడ్డి (ప్రతినిధి)ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ఉపాధ్యాయుల యూనియన్ కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లో నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, విద్యా సదస్సు పై ఎస్ టి యు తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుతో న్యూఢిల్లీకి వెళ్లి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల టిఈటి రద్దు కోసం చేపట్టిన ధర్నాలో పాల్గొన్నారు. కామారెడ్డి ఎస్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంపరి ప్రవీణ్ కుమార్, కుంట రాములు, మాజీ అధ్యక్షుడు ఖలీముద్దీన్, పందిరి రాజేష్ లను రాష్ట్ర అధ్యక్షుడు సదానంద గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ ల చేతుల మీదుగా ఘనంగా.ఆత్మీయంగా సన్మానించడం జరిగింది.

## ద్విచక్ర వాహనం డీ, ఒక్కరు మృతి.

**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ని కెసిఆర్ కాలనీకి చెందిన ఎర్రోళ్ల లస్మయ్య వయస్సు 75 సంవత్సరంలు తన టీవీఎస్ బండి పై గ్రామానికి వెళ్లి తిరిగి తన నివాసమైన కెసిఆర్ కాలనీకి వస్తుండగా, మార్గమధ్యంలో రోడ్డుపై కెసిఆర్ కాలనీ కమాన్ సమీపంలో ఉదయం సుమారు 11:40 గంటల సమయంలో మోర్తాడ్ వైపు నుండి కమ్మర్పల్లి వైపు వస్తున్న టాటా టిగోర్ కారు డ్రైవర్ అతివేగంగా మరియు అజాగ్రత్తగా వాహనం నడుపుతూ వచ్చి లస్మయ్య టీవీఎస్ బండి ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదం వల్ల లస్మయ్య రోడ్డుపై పడిపోవడంతో తలకు, రెండు కాళ్లకు, దవడ భాగానికి మరియు ఎడమ కన్ను పక్కన తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు . ఈ విషయమై మృతుడి కుమార్తె ఎర్రోళ్ల వసంత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కమ్మర్పల్లి ఎస్సై శ్రీ జి. అనిల్ రెడ్డి తెలిపారు.





# బర్దిపూర్‌లో మహాత్ముల విగ్రహాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

## పలు హామీలను ఇచ్చిన ఎమ్మెల్యే

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి)**

డిచ్పల్లి మండలంలోని బర్దిపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్ముల విగ్రహాలు గ్రామాల్లో ప్రతిష్ఠించడం ద్వారా వారి భావజాలం ప్రజల మనసుల్లో నిలుస్తుందని అన్నారు. జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశం, ప్రాంతాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా తీసుకుని మేధావులుగా ఎదగాలని, మహాత్ములను ఆదర్శంగా తీసుకుని జీవన సరళిని మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

బర్దిపూర్ గ్రామంలో ఇళ్లులేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని, ఇళ్ల స్థలాలు లేనివారికి 70 గజాల స్థలం కేటాయించి గృహనిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట్ల భాస్కర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జెల్ల బాబు, ఉపాధ్యక్షుడు జాంపండ్ల నర్సయ్య, కార్యదర్శి దాసరి చందు, విగ్రహ దాతలు, ఉప సర్పంచ్ తోట మహేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గొట్టిపాటి వాసు, ఇతర ప్రజాప్రతినిధులు, దళిత సంఘ నాయకులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం దళిత సంఘ నాయకులు ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది



# ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం.







**బోధన్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాల్లో వేద పండితుల సమక్షంలో ప్రత్యేక హోమాలు, యజ్ఞాలు, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, భజనలు, శోభాయాత్రలతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఉత్సవాల ముగింపులో అమ్మవారికి మహా నైవేద్య సమర్పణతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజల శాంతి సౌఖ్యాల కోసం అమ్మవారి ఆశీస్సులు కోరుతూ గ్రామస్తులంతా సమిష్టిగా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులు దుబ్బాక రవీందర్ గౌడ్, రమేష్ గౌడ్, మహేష్ గౌడ్, పరుశు రాం గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బుస్సాపూర్‌లో రోడ్డు ప్రమాదం...
## వ్యవసాయ కూలీ మృతి

మెండోరా:ఫిబ్రవరి/ 22 (ప్రజా జ్యోతి)

మెండోరా మండలంలోని బుస్సాపూర్ గ్రామ శివారులో నిన్న సాయంత్రం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ధోనీ పోశెట్టి (56), వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పోశెట్టి వ్యవసాయ పనులు ముగించుకుని తన టీవీఎస్ ఎక్స్.యల్ ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా, బుస్సాపూర్ గ్రామ శివారులోని యు-టర్న్ వద్ద ప్రమాదం జరిగింది. నిర్మల్ వైపు నుండి ఆర్మూర్ వైపు వెళ్తున్న (టిఎస్ఆర్టిసి) లహరి బస్సు అతని వాహనాన్ని ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో పోశెట్టికి చెవులు, ముక్కు మరియు కాలికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం నిర్మల్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య ధోనీ వినోద మరియు ఒక కుమార్తె ఉన్నారు. వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని మెండోరా ఎస్.ఐ జాదవ్ సుహాసిని తెలిపారు.



# శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో 2006-07 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

మెండోరా:ఫిబ్రవరి/ 22 (ప్రజా జ్యోతి)

మెండోరా మండలంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పోచంపాడు 2006-07 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ--విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకొని పాఠశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆ కాలంలో సేవలందించిన ఆచార్య బృందం ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ విద్యార్థులు వారికి సన్మానం చేశారు. గురువులు తమ అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థుల అభివృద్ధి పట్ల గర్వం వ్యక్తం చేశారు.

సమ్మేళనం సందర్భంగా పాఠశాల అభివృద్ధి కోసం సహకరించేందుకు, పునర్వైభవం తీసుకురావడానికి తమవంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు సంకల్పించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.ఆనాటి జ్ఞాపకాలు, మధురమైన అనుభూతులు, నవ్వులు--ఆనందాలతో కార్యక్రమం సార్థకంగా ముగిసింది.



# రితన్య చికిత్సకు రూ.7 లక్షల ఎల్‌ఓసీ అందజేత

## రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి సహాయం



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన చిన్నారి రితన్య వైద్య చికిత్స కోసం రూ.7 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆమె తండ్రి దార్రాజుల సుమన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్య క్రమంలో ముఖ్యమని, అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. రితన్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు ఉమ్మాజి నరేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు

## లచ్చవర్ సుహాసినినితిన్



**రెంజల్, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి ):**

బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తూము పద్మశరత్ రెడ్డి లను రెంజల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లచ్చేవార్ సుహాసినినితిన్ లు బోధన్ లోని అయన స్వగృహం లో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంగారాం, రాకేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోరత తీర్చడానికీ పైపు లైన్ బిగింపు

**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 22,ప్రజా జ్యోతి.**

కమ్మరపల్లి మండలం హాసకోత్తుర్ గ్రామంలోనీ, రానున్న వేసవికాలం దృష్ట్యా నీటి కొరత ఉండకూడదని ముందుగా గమనించి నీరు వృధా కాకుండా ట్యాప్ లు బిగించి, కొత్త పైప్ లైన్ వేసి నీరు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రేవతి గంగాధర్, ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్, పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్, వార్డు సభ్యులు పెద్ది సృజన్, కుందేటి శ్రీనివాస్, అశోక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

